


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 24, నవంబర్ 2026




# పాల్వంచ బిడ్డ ప్రపంచ వేదికపై గర్జన

## దావోస్‌లో డాక్టర్ మధుసూదన్ రెడ్డి సరికొత్త చరిత్ర

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణలోని మారుమూల ప్రాంతమైన పాల్వంచలో ఒక సాధారణ ఉపాధ్యాయునిగా, విద్యావేత్తగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఒక వ్యక్తి, నేడు ప్రపంచ ఆర్థిక వేదిక పై దేశం గర్వించేలా అద్భుతాలు సృష్టిస్తున్నారు. విలిన్ బయో మెడ్ లిమిటెడ్  మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి యడమకంటి.




# పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ




**ఖమ్మం, సూర్య బ్యూరో** :పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.




# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత






- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా పటిష్ట చర్యలు
- నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు త్వరలో మరో 2500 ఇందిరమ్మ ఇండ్లు నగరంలో మంజూరు
- ఖమ్మం 4వ డివిజన్ నందు నిర్మించిన బాలాజీ నగర్ అర్బన్ పి.హెచ్.సి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల




# పాల్వంచ బిడ్డ ప్రపంచ వేదికపై గర్జన



స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 56వ ప్రపంచ ఆర్థిక సదస్సులో దాదాపు రూ. 2,200 కోట్ల భారీ పెట్టుబడుల ఒప్పందాలతో అందరి దృష్టిని ఆకర్షించారు.

**కె ఎల్ ఆర్ సంస్థల నుంచి దావోస్ వరకు..**

డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం మొదలయింది. పాల్వంచలోని ప్రసిద్ధ కే ఎల్ ఆర్ విద్యా సంస్థల నుంచి ప్రారంభమైంది. తన మామ దివంగత డాక్టర్ కె. లక్ష్మారెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఆ సంస్థల సెక్రటరీగా ఆయన ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారు. పాల్వంచలోని ఆ మట్టిలో నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదక్షతే నేడు తనను ఈ స్థాయికి చేర్చాయని ఆయన గర్వంగా చెబుతుంటారు. "పాల్వంచలో కేఎలఆర్ సంస్థల సెక్రటరీగా నేను నేర్చుకున్న పాఠాలే నేడు దావోస్‌లోని ఈ గ్లోబల్ బోర్డ్‌రూమ్‌లలో నిర్ణయాలు తీసుకోవడానికి నాకు ధైర్యాన్ని ఇచ్చాయి" అని డాక్టర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మహారాష్ట్రలో రూ. 2,100 కోట్ల 'ఫార్మా సిటీ'



స్విట్జర్లాండ్‌కు చెందిన 'స్కా గ్రూప్ ఏజీ' ద్వారా మహారాష్ట్ర ప్రభుత్వంతో డాక్టర్ రెడ్డి చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నారు. నాసిక్‌లో ఇంటిగ్రేటెడ్ ఫార్మా సిటీ: రూ. 2,100 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో నాసిక్‌లో భారీ ఫార్మా హబ్‌ను నిర్మిస్తున్నార ఉపాధి: ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 4,850 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి అని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టులో విలిన్ బయో మెడ్ లిమిటెడ్ ప్రధాన భాగస్వామిగా వ్యవహరించనుంది.కేరళలో రూ. 100 కోట్ల మెడికల్ హబ్‌మెడికల్ డివైజ్ తయారీ రంగంలో కేరళ ప్రభుత్వంతో డాక్టర్ రెడ్డి రూ. 100 కోట్ల ఒప్పందం చేసుకున్నారు. దీని ద్వారా మరో 200 మందికి ఉపాధి లభించనుంది. కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి. రాజీవ్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.ఖతార్ ప్రభుత్వంతో చర్చలు అంతర్జాతీయ విస్తరణలో భాగంగా ఖతార్ దేశానికి చెందిన పెట్టుబడిదారులతో కూడా డాక్టర్ రెడ్డి చర్చలు జరిపారు. విలిన్ బయో మెడ్ సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు.

పాల్వంచ గడ్డపై ఒక సామాన్య నేపథ్యం నుంచి మొదలై, నేడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వంటి అగ్రనేతల సమక్షంలో భారీ ఒప్పందాలు కుదుర్చుకునే స్థాయికి ఎదిగిన డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం తెలుగు వారందరికీ స్ఫూర్తిదాయకం.

## పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి



జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్థంగా స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన ఓటు వేయడంతో పాటు మనకు తెలిసిన అందరిని ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు.ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని, నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత




**ఖమ్మం,సూర్య బ్యూరో జనవరి -23:**

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు. ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని, అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత వాటిపై చర్చించి మంజూరు చేయిస్తానని అన్నారు.మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత నగరంగా అభివృద్ధి చెందాలని , విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.

గతంలో తాన మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు.

ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల 43 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలకే కాకుండా చుట్టు పక్కల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని అన్నారు.

ప్రజలు ప్రతి చిన్న అవసరానికి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న, చిన్న జ్వరం కేసులు, రక్త పరీక్షలు వంటి సేవలు హెల్త్ సెంటర్ వద్ద తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు సంబంధించి 100 శాతం ఏ.ఎన్.సి. చెకప్ ఇక్కడి నుంచి జరగాలని కలెక్టర్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు.



ఏ.ఎన్.సి. చెక్ అప్ లతో పాటు ప్రసవాలు, కొత్తగా పుట్టిన శిశువులకు టీకాలు కూడా 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరిగేలా కృషి చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. మంత్రి సూచనలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలో అవసరమైన మేర నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డ్రగ్స్ మాఫియాకు భారీ దెబ్బ

**- సీసీఎస్ , కొత్తగూడెం పోలీసుల సంయుక్త దాడి**
**- 132.5 కేజీలు, రూ.66.25 లక్షల విలువైన గంజాయి స్వాధీనం**
**- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్**






కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లాలో గంజాయి అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా సీసీఎస్ పోలీసులు, కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో సుమారు రూ.66.25 లక్షల విలువైన 132.5 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సీసీఎస్ సిబ్బంది, కొత్తగూడెం టూ టౌన్ ఎసఐ మనీషా ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం రామవరం ఎస్సీబీ నగర్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారని తెలిపారు. ఒడిశా రాష్ట్రం నుంచి తమిళనాడు రాష్ట్రానికి గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో అప్రమత్తమైన పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారన్నారు. ఈ క్రమంలో టీఎన్ 99 జె 7130 నంబరు గల ఐచర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో భారీగా గంజాయి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వాహనంలో ఉన్న ఇద్దరు నిందితులు తమిళనాడు రాష్ట్రం తుత్తుకుడి జిల్లా శిరవాయిగుండం తాలూకా తదనాకులం గ్రామానికి చెందిన డ్రైవర్ కొమురాజు అలియాస్ సుదళాయి కుమారుడు, తమిళనాడు రాష్ట్రం తిరునవెల్లి జిల్లా పెట్టాయి గ్రామం డ్రైవర్ రాజగోపాల్ అలియాస్ ముత్తయ్య కుమారుడులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టామన్నారు. వీరితో పాటు గంజాయి లోడును తీసుకునే తమిళనాడు రాష్ట్రానికి చెందిన మారిముత్తు, ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా కలిమెల గ్రామానికి చెందిన సరఫరాదారుడు దేవా అలియాస్ దేవారెడ్డి, అదే ప్రాంతానికి చెందిన దారాబాబులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయిని తరలిస్తున్న ఒక ఐచర్ వాహనం, ఒక సెల్ ఫోన్ 3,000 రూపాయల నగదును పట్టుబడిన ఇద్దరు నిందితులను నుంచి స్వాధీనం చేసుకుని వారిని న్యాయస్థానంలో హాజరుపరచి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన సీసీఎస్ సీఐ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, కొత్తగూడెం 2 టౌన్ సీఐ ప్రతాప్, ఎస్సై మనీషాతో పాటు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని స్పష్టం చేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస వేడుక




ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్) – వసంత పంచమిని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక 15వ వార్డు వెంగల రావు కాలనీలోని అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ మరియు అంగన్వాడీ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రోహిణి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.వాసవి క్లబ్ వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, అంగన్వాడీ టీచర్ శారద ఉదయం నుండే అంగన్వాడీ సెంటర్‌ను ముస్తాబు చేసి పిల్లలతో సరస్వతి పూజ నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు, బిస్కెట్లు, చాక్లెట్లు మరియు ఆట వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోహిణి, వాసవి క్లబ్ 3 క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ప్రధాన , రాచర్ల వాణి, కోశాధికారి సముద్రాల ఉషారాణి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కటకం సత్యేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి తీర్థాల నాగరాజు, కోశాధికారి బోనగిరి రమేష్, అంగన్వాడీ టీచర్లు శారద, నాయకులు ఆయా రజిత, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమం

**-స్థానిక హై స్కూల్లో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన**




అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పిల్లలకు ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించారు. ఆహార అలవాట్లు, వ్యక్తిగత శుభ్రతపై శిక్షణ ఇచ్చారు.తదుపరి స్వచ్ భారత్ విషయంపై వ్రాతపూర్వక పరీక్షలు నిర్వహించి, గెలుపించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు దుర్గ భవాని, ఆశవర్ధిని, సీత, మంగతయమ్మ, వీరాకుమారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పిల్లలలో శుభ్రత, ఆరోగ్య అవగాహనలను పెంచుతూ, స్వచ్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తోందని స్థానికులు చెబుతున్నారు.




# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తా

**-ఆడపడుచుల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి-షాదిముబారక్ కొండంత అండ**
**-232లబ్ధిదారులకు రూ.2.32కోట్ల ఆర్థిక సహాయం**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**-కొత్తగూడెంలో అట్టహాసంగా చెక్కుల పంపిణి**





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తామని, పథకాల అమలులో ఎలాంటి వివక్ష ఉండబోదని, పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 232 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 2.32 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే దఫాలో ఇంత పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఆడపిల్ల పెళ్లి చేసేటప్పుడు పేద తల్లిదండ్రులు అప్పుల పాలు కాకుండా ప్రభుత్వం అందిస్తున్న రూ. 1,00,116 ఆర్థిక సాయం కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. కేవలం ఒక్క రోజులోనే ఐదు మండలాల ప్రజలకు ఇంత భారీ స్థాయిలో నిధులు విడుదల కావడం నియోజకవర్గ చరిత్రలో ఒక రికార్డు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్లు పుల్లయ్య, శిరీష, కృష్ణ, కృష్ణప్రసాద్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, తోట రాజు, మాచర్ల శ్రీనివాస్, పొదిలి శ్రీనివాస్, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కోరితే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

- అవినీతి రహిత పాలన అందిస్తాం
- బహుజనులకు ప్రశ్నించే మనస్తత్వం రావాలి
- గతంలో ఇల్లందు ను అభివృద్ధి చేసింది మేమే
- బహుజనుల చైతన్య యాత్రలో మడత వెంకట్ గౌడ్






**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు పట్టణ ప్రజలు కోరితే పోటీ చేస్తామని, అవినీతి రహిత పాలన అందిస్తామని బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్, మున్సిపల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన బహుజన చైతన్య యాత్రలో గౌడ్ మాట్లాడారు. బహుజనులను అగ్రవర్ణాలు అనగ దొక్కుతున్న నేటి రోజుల్లో ఎస్టి, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలు చైతన్యవంతులు కావాలని, ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు చైర్మన్ పదవిని బిసి జనరల్ గా ప్రకటించి రెండు గంటల వ్యవధిలోనే మళ్లీ ఓసి జనరల్ మార్చడం లో అగ్రవర్ణాల కుట్ర దాగి ఉందన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. ఇల్లందు అభివృద్ధి కోసమే తాము బిఆరఎస్ పార్టీలోకి వెళ్ళామని, కెసిఆర్, కేటీఆర్, తుమ్మల, కోరం కనకయ్య సహాయ సహకారాలతో ఆనాడు రూ.120 కోట్ల అభివృద్ధి నిధులను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. అయితే తాము తెచ్చిన నిధులను గత పాలకులు ఖర్చుపెట్టి తామే తెచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న తాము ఇల్లందు అభివృద్ధి కోసమే టిఆరఎస్ పార్టీలోకి వెళ్ళామని, కోరం కనకయ్య ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ గెలుపు వెనక తన కృషి ఎంతో ఉందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా గెలవగానే సరిపోదని అభివృద్ధి పనులకు నిధులు తెచ్చే సత్తా ఉండాలని, అది ఒక్క మడత దంపతులకే సాధ్యమవుతుందని అన్నారు. విద్యావేత్త,ఇల్లందు బిసి కులాల నాయకులు దండు రామచందర్ మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన యువతీ యువకుల్లో చైతన్యం వచ్చిన నాడే అగ్రవర్ణాల ఆధిపత్యం నశిస్తుందని అన్నారు. ఉద్యమంలో బీసీలమంతా ఏకమై 42 శాతం రిజర్వేషన్ను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

**బహుజనులయాత్రలో మడతకు నీరాజనాలు**

బహుజనుల యాత్ర తొలి రోజున ఏక్తా హౌస్ నుండి ప్రారంభమైంది. జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, పటేల్ చౌక్, బుగ్గ వాగు సెంటర్లో మీదుగా తిరిగి ఏక్త హౌస్ కు చేరుకుంది. దారి మధ్యలో ప్రజలు మడత వెంకట్ గౌడ్ కు నీరాజనాలు పలికారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సోదరుడు కోరం సురేందర్ మడతో కరచాలనం చేసి అభినందించారు. అనేక మంది వ్యాపారస్తులు ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించారు. భాజా భజంత్రీలతో, బాణసంచా కాలుస్తూ యాత్ర కొనసాగింది. అనేకమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మడతను ఆశీర్వదించారు. రాష్ట్రంలోని బహుజనుల హక్కుల కోసం మడత పోరాటం హర్షనీయమని అన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం కలక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్): 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని స్పష్టం చేసారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు.

అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి, ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన... సర్పంచ్



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) చుంచుపల్లి మండల రిపోర్టర్ డి. జాన్సన్ డేవిడ్ (బాబు) ఆధ్వర్యంలో బాబు క్యాంప్ సర్పంచ్ నునావత్ కుమారి 2026 సూర్య దినపత్రిక క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను సూర్య దినపత్రికలో ప్రచురించి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో సూర్య దినపత్రిక ముందుంటుందని తెలిపారు. గ్రామాలలోని వార్తలను సేకరించి సూర్య దినపత్రికలో ప్రచురించడంలో చక్కటి పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, బాబు క్యాంప్ ఉపసర్పంచ్ పోలమూరు శ్రీనివాస్, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సాహించేందుకే సీఎం కప్ క్రీడల పోటీలు

**కాకర్ల లో ఆటల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ బుల్లి**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని కాకర్ల గ్రామ రైతు వేదిక వద్ద సీఎం కప్ ఆటల పోటీల్లో భాగంగా మూడవ రోజు పోటీలను కాకర్ల సర్పంచ్ బానోత్ బుల్లి ప్రారంభించారు. జూలూరుపాడు క్లస్టర్ స్థాయి వాలీబాల్ పోటీల్లో సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల పట్ల ప్రోత్సహించి వారిలోని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు సీఎం కప్ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందని, క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరచాలని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి జుంకీలాల్,ఎంపీవో తులసిరాం,కాకర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు,పిఈటి యుగేంద్ర, కాకర్ల గ్రామ ఉప సర్పంచ్ రాచబంటి కోటేశ్వరరావు, జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జిడుగు రాఘవ, చెరుకుమల్లి నవీన్ కుమార్, పాతర్లపాటి వెంకయ్య, బానోత్ దశరథ్, బానోతు శ్రీను,జల్లికి రాధాకృష్ణ, సోబ్బన్ని లాలయ్య, కంచిపోగు రాజేశేఖర్,పల్లపు కొండలరావు, కంపసాటి వెంకటనారాయణ, ముక్తేశ్వరరావు,ఉదారి రాము, మంద రమేష్, త్రినేష్,పీట్ల వెంకటేష్,వెంకట కృష్ణ, చర్ల నాగరాజు,యహన్,కూనపురి రాము తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 24 జనవరి 2026

# రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి......

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-ఖమ్మం 53వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంత్రి వర్యులు, శుక్రవారం ఖమ్మం 53వ డివిజన్ లో 3 కోట్ల 98 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 33 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నగరంలో రహదారుల విస్తరణ పనులు ప్రజలు ఒప్పుకుంటే చేపడతామని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలని అన్నారు. నగరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటాయని, మన సంపద పెరుగుతుందని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో నేడు గాలి సరిగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి మనకు రావద్దని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాకు అవసరమైన విద్య, వైద్యం, జాతీయ రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి అన్నారు. నగరంలోని డివిజన్ లలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు నిర్మించడంతో పాటు వాటిని సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను





నేడు ఉదయం మంత్రివర్యులు ప్రారంభించారని, దీని వల్ల 7 డివిజన్ల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోడ్డు విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణ పనులపై మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గాంధీ చౌక్ వద్ద మరో హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని, దీనిని త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ గా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. 155 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తున్నామని, నగరంలో తీగల వంతెన, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారులు విశేష కృషితో అభివృద్ధి పనులను ప్రణాళికా ప్రకారంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ విజేత, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు

**-ఫ్లోరైడ్ కలిగిన వాటర్ పరీక్షలు చేస్తుసి, మంచినీరును అందించేందుకు సర్పంచి ప్రయత్నాలు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**







సింగరేణిటకారేపల్లి జనవరి 22 ఊసింగరేణి మండల పరిధిలోని రావోజితండా గ్రామపంచాయతీలో, రైల్వే ట్రాక్ దగ్గర రోడ్డు మరమ్మత్తులు చేయడంతో,మిషన్ భగీరథ పైప్లైన్ పగలటం జరిగింది.దాని వలన రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రావటం లేదు, మల్లన్న గూడెం హేబిటేషన్లో బావి ద్వారా సరఫరాయేనీరు, ఫ్లోరైడ్ ఉండటం వలన,గత మూడు నెలల నుండి ఇవ్వటం లేదు, మిషన్ భగీరథ నీరు మాత్రమే ఇవ్వటం జరుగుతుంది. ప్రస్తుతం అది రిపేరులో ఉన్నందున గ్రామ ప్రజలు,విజ్ఞప్తి మేరకు, మల్లన్నగూడెం బావిలో ఉన్న నీరును ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ఎఇ వారికి నిన్న బుధవారం పరీక్షల నిమిత్తం మళ్లీ పంపించడం జరిగింది, పరిశీలించి రిపోర్టర్ రావడం జరిగింది.ఆ నీరు అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, త్రాగటానికి ఉపయోగించకూడదని, రిపోర్టు రావడం జరిగింది.ఆ విషయం మండల పంచాయతీ అధికారికి గారికి, చెప్పడం జరిగింది. వారి ఆదేశాల ప్రకారం, ఈరోజు,మైకు ద్వారా ఎనౌన్స్మెంట్ చేసి గ్రామ ప్రజలకు తెలియపరచి నీరు, క్లోరినేషన్ చేసి వదలటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వార్డు మెంబర్ రామమూర్తి, ఉపాధి హామీ పథకం మేటు నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ సిబ్బంది రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు,

# పోలీస్ స్టేషన్ను సందర్శించిన పోలీస్ బాస్ సునీల్ దత్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 23 :**



ఖమ్మం జిల్లా పోలీసు కమిషనర్ పి సునీల్ దత్ కల్లూరు పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించారు ఖమ్మం నుంచి ప్రత్యేకంగా వైరా పోలీస్ స్టేషన్ వరకు వచ్చిన ఆయన అక్కడ నుంచి ఆకస్మికంగా కల్లూరు పోలీస్ స్టేషన్ను సందర్శించారు ఈ సందర్భంగా స్టేషన్ భవనమును పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, కల్లూరు పోలీసుల పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న కల్లూరు కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించటం శాంతి భద్రతల విషయంలో ఆయన చూపిస్తున్న చొరవ ప్రాధాన్యతను సంతరించుకుంది అనంతరం కల్లూరు మున్సిపాలిటీలో పర్యటిస్తున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. అయితే కల్లూరు పోలీస్ స్టేషన్లో కొంత కాలంగా చేతివాటం చూపిస్తున్న ఒకరిద్దరు కానిస్టేబుల్ లకు మాత్రం వణుకు పుడుతుందని, వారి కోసమే వచ్చారేమోనని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, కల్లూరు రూరల్ సీఐ ముత్తిలింగం, ఏఎస? చారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్తిత్వ నినాదాలతో ప్రజా ఉద్యమానికి నష్టం..

**-సిపిఎం పార్టీ ఏది పోతు నాగయ్య మొదటి వర్ధంతి..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 22ఊకులం మతం ప్రాంతం పేరుతో చేసే ఉద్యమాలు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను విభజిస్తాయని ఇది ప్రజా ఉద్యమానికి నష్టమని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కె నరేంద్ర అన్నారు.సిపిఎం సీనియర్ గిరిజన నాయకుడు ఎరిపోతు నాగయ్య ప్రథమ వర్ధంతి సభ చీములపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవి బాబు అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ..ఈ రకమైన ఉద్యమాలు పరిపాలించే పాలకులకు లాభం చేకూర్చడమేనని ఈ ఉద్యమాలు ప్రజల దైనందిన సమస్యలపై కాకుండా కేవలం నినాదాలు చుట్టూ తిరుగుతూ సమస్యలను పక్కదారి పట్టించే విధంగా ప్రజలను చీల్చి వేసే విధంగా అలాంటి ఉద్యమాలే ఒకే కులంలో రిజర్వేషన్లక్కై,జాబితాల నుంచి తొలగించాలని, ఒక ప్రాంతం అభివృద్ధి చెందలేదని ప్రాంతీయత పేరుతో ఏర్పాటు వాద ఉద్యమాలు, మెజారిటీ మత ప్రజలను ఒక వైపు నిలబెట్టుటకు హిందుత్వ మతోన్మాదం ఇందుకు ఉదాహరణలని ఈ కారణంగానే ప్రజాస్వామ్య సోషలిస్టు రాజ్యాలు సూపర్ పవర్ గా అభివృద్ధి చెందుతుంటే భారతదేశం అభివృద్ధి చెందకుండా మితవాద మార్గంలో ప్రజాసంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం పాలకులు చేస్తున్నారని అందులో భాగంగానే ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యవాదం తో ట్రంప్, మతోన్మాదంతో మోడీ వ్యవహరిస్తున్నారని ఈ ఉద్యమాల పట్ల ప్రజలు




అప్రమత్తంగా ఉండాలని ఒకే నరేంద్ర పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన పెన్షన్ల పెంపు,57 సంవత్సరాలకే ఇచ్చే కొత్త పెన్షన్లు,ఇంకా 420 హామీలను వెంటనే అమలు చేయాలని కే నరేంద్ర డిమాండ్ చేశారు.ఎర్రిపోతు నాగయ్య స్తూపం ముందు జెండాను పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు ఎగరవేశారు.ఈ వర్ధంతి సభలో పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ బాబు,పార్టీ సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య, రాచబంటి పుల్లయ్య,మన్యం బ్రహ్మయ్య,వాంకుడోత్ రామకోటి,షేర్ వెంకటేశ్వర్లు, సతీమణి రాంబాయి,షేరు లలితమ్మ,గోకినపల్లి భారత లక్ష్మి,రాచర్ల రణధీర్,సామెల్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి!

**– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలంలోని కామేపల్లి రైతు వేదిక నందు రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్లో నమోదు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య ,మండల వ్యవసాయ అధికారి బి .తారా దేవి పరిశీలన చేసినారు. ఈ నమోదు ప్రక్రియను చేయించుకోవాల్సిందిగా తెలియజేసినారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈ యొక్క ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పలు సూచనలు చేసినారు.

**ఫార్మర్ రిజిస్ట్రీ వలన ఉపయోగాలు;**

కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే " ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూభారతి పోర్టల్ లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం మరియు ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏ ఈ వో )లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బతదితరులు పాల్గొన్నారు.జిల్లా లో 340072 మంది పట్టాదారులు ఉండగా 211064 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు ఇంకా 129028 మంది పట్టదర్ రైతులు ఫార్మల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సింది ఉన్నది కావున రైతు సోదరులందరూ కూడా



తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేయునది ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా 62%తో ముందుండి రాష్ట్రంలోనే ప్ర ప్రథమం గా ఖమ్మం జిల్లా ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గారు తెలియజేసినారు.రైతులకు ఫార్మర్ హిస్టరీ వలన ఉపయోగాల గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పి .వేదిత రైతులు జరుపాల ల బాల్య, జరపల ఊద్య, బానోత్ బాలాజీ ,కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి!

**-ప్రజలకు ఉపాధి హక్కు- పంచాయతీలకు పాలన అధికారం కల్పించాలి.**

**-కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కేంద్రంలోని భారతీ య జనతా పార్టీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తూ, గ్రామపం చాయతీ లకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికా రాలను నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టం గ్రామీణ ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు పేద ప్రజలకు ప్రమాదకరంగా మారాయని, ముఖ్యంగా దినసరి కూలీలు, మహిళలు, దళిత, ఆదివాసీ, గిరిజన కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో నిరుద్యోగం పెరిగి గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇకపై గ్రామాల్లో చేపట్టే పనులు గ్రామసభ నిర్ణయాలపై కాకుండా ఢిల్లీ నిర్ణయాలపై ఆధారపడి ఉ ంటాయని, ఇది పంచాయతీ రాజ్ వ్యవస్థకు తూట్లు పొడిచే చర్యగా అభివర్ణించారు. గతంలో గ్రామసభలే పనులు, ఖర్చులు నిర్ణయించేవని, కానీ కొత్త చట్టంతో ఆ అధికారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ చేతుల్లోకి వెళ్లిందన్నారు. గ్రామాల్లో నిర్మించే ఆస్తులపై కూడా ప్రజల హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని తెలిపారు. పేదోడికి కూడు పెట్టే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిలబడుతుందని నరసింహారెడ్డి స్పష్టం చేశారు.

# దాతృత్వం కొనసాగిస్తున్న గొల్లపూడి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



8 వ డివిజన్ గోపాల పురంలో మెడిసిన్ చదువుతున్న విద్యార్థినికి వరుసగా నాల్గవ సంవత్సరం ఫీజుని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా స్థానికుడు మనసున్న దాత గొల్లపూడి రాం ప్రసాద్ శుక్రవారం అందించారు.మొదటి సంవత్సరం ఫీజు లక్షా ఇరవై వేలు అజయ్ చేతుల మీదుగా అందించినప్పుడు, ఎంబిబిఎస్ పూర్తి అయ్యేంతవరకు బాధ్యత తీసుకోమని సూచించిన దానిలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మూడు సంవత్సరాలుగా పరంపర కొనసాగిస్తూ నాల్గవ సంవత్సరం ఫీజును అరవై ఐదు వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8 వ డివిజన్ నాయకులు అశోక్, మోహన్, నరసింహ, శ్రీను, ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత గొల్లపూడి రాంప్రసాద్ ను పరువు పలువురు అభినందించారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-మధ్యాహ్న భోజన పథకంపై సర్పంచ్ యర్రా. రమేష్ తనిఖీ**

**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్**

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని లింగపాలెం గ్రామ సర్పంచ్ యర్రా. రమేష్ సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసిన సర్పంచ్, వంటల రుచిపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ.. ప్రతిరోజూ ఏయే కూరగాయలు పెడుతున్నారు? వారానికి ఎన్ని రోజులు గుడ్లు అందిస్తున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులే చదువుకుంటున్నారని, వారికి ఉపాధ్యాయులే తల్లిదండ్రులై అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని కోరారు. ముఖ్యంగా భోజన విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవితేజ, పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది పాల్గొన్నారు.

# త్రివేణి లో వసంత పంచమి వేడుక

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఈరోజు ఖమ్మం పట్టణంలోని త్రివేణి విద్యాసంస్థల్లో చదువుల తల్లి సరస్వతి దేవి యొక్క జయంతి శ్రీ పంచమిని ఘనంగా నిర్వహించారు ఈరోజు ఎటువంటి కార్యక్రమాలు తలపెట్టిన అవి నిర్విఘ్నంగా పూర్తవుతాయని అలాగే ఈరోజు పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు సరస్వతి అమ్మవారికి పూలమాల అలంకరించి అమ్మవారి యొక్క ఆశీస్సులు తీసుకోవడం జరిగింది అలాగే పాఠశాల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మా పిల్లలందరూ కూడా చక్కని వికాసం తోటి, నైపుణ్యం తోటి, వృద్ధిలోకి రావాలని, వారి భవిష్యత్తు అందంగా తీర్చిదిద్దాలని ఆ చదువుల తల్లి సరస్వతి దేవిని ప్రార్థించారు అమ్మవారి యొక్క ఆశీస్సులు అందరు పిల్లల పైన ఉండాలని అభిలషించారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేతాజీ జయంతి వేడుక



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ జయంతి వేడుక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ వేడుకలో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా అర్పించాలని స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేశ స్వాతంత్రాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింక్ రోడ్డు మరమ్మత్తుల పనులు ప్రారంభం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి వియ్యం బంజర లింకు రోడ్డు పనులను సింగరేణి అధికారులు ప్రారంభించారు. ధ్వంసమైన పెనుబల్లి వివిఎం బంజర్ లింకు రహదారిని తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని సింగరేణి అధికారులు సిపిఎం పోరాట ఫలితంగా శుక్రవారం పనులు ప్రారంభించారు. పెనుబల్లి వివిఎం బంజర్ లింక్ రహదారి సింగరేణి బొగ్గు లారీల రవాణా కారణంగా ధ్వంసం అయింది. దీంతో రహదారి వెంబడి దుమ్ము ధూళితో ప్రజల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. రహదారి పై బొగ్గు లారీల రవాణా వల్ల వెలువడుతున్న దుమ్ము ధూళితో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దీంతో ఇటీవల సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం తక్షణం చేపట్టాలని సిపిఎం మండల కమిటీ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీనితో స్పందించిన సింగరేణి అధికారి వారం రోజుల్లో సిపిఎం పోరాట ఫలితంగా రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అడవి జంతు గుణగణన

- పాదముద్రలు విసర్జితాల ఆధారంగా లెక్కింపు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



అటవీ శాఖ అధికారులు వన్యప్రాణి ఘణన చేపట్టారు. వైల్డ్ లైఫ్ సెన్సెస్ లో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి రేంజ్ లో గల చౌడారం బీట్ లో జంతువుల గుణగణాలు లెక్కింపు చేపట్టారు. ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సత్తుపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సత్తుపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిబ్బంది తో కలిసి ఉదయం 6 గంటల నుండి రిజర్వ్ ఫారెస్ట్ లో శాకాహార, మాంసాహార జంతువులను లెక్కించే పనిలో పడ్డారు. అటవీ సిబ్బంది, వాలంటీర్లు కలిసి ట్రాన్సెక్ట్, ట్రయల్ పద్ధతుల ద్వారా పాదముద్రలు, విసర్జితాలు, వెంట్రుకల ఆధారంగా లెక్కించారు. ఇప్పటికి చౌడారం బీట్ లో వన్య ప్రాణులను పాద ముద్రలు ద్వారా గుర్తించిన ఆనవాళ్లను బట్టి జింకలు,దుప్పులు,అడవి పందులో అలానే భవన్నపాలెం బీట్ లో అడవి దున్నపోతులు ఉన్నట్లు గుర్తించారు. ఈ గుణ గణాల వలన అడవి ఆవాసాలు, జీవవైవిధ్యాన్ని అంచనా వేయడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్బీఓ మంజుల, ఎఫ్?ర? స్నేహలత, డిఆర్వో పిచ్చేశ్వరరావు, బిట్ ఆఫీసర్, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ముమ్మరంగా పారిశుద్ధ పనులు ...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో పరిశుద్ధ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సర్పంచి కొండ కృష్ణవేణి,మహిపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం వీధి దీపాల మరమ్మత్తులు, మురుగు కాలవల పూడికతీత పనులు పర్యవేక్షించారు. రహదారి వెంబడి పిచ్చి మొక్కలు తొలగింపు తో పాటు తాగునీటి సరఫరా కోసం నూతన గేటు వాల్వలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధం తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు... ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ పంచాయతీ కార్యదర్శి నీరజ వార్డు సభ్యులు రామనాథం, మంద నవ్య, శేఖరు, వీరయ్య,అంతోటి వెంకన్న గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అతివేగం.. అనర్ధదాయకం

- రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి
- హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించిన ఎస్సై కవి





వేంసూరు సూర్య మేజర్ న్యూస్

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలని, అజాగ్రత్తతో కూడిన అతివేగం కుటుంబాల్లో తీరని శోకాన్ని నింపుతుందని స్థానిక ఎస్సై కవిత సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లూరు గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు మరియు హెల్మెట్ ఆవశ్యకతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై అతివేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 18 ఏళ్ల లోపు వయసున్న విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. ఏదైనా అవాంఛనీయ ప్రమాదం జరిగితే, ఆ కుటుంబం పెట్టుకున్న ఆశలు అడియాశలవుతాయని గుర్తు చేశారు. హెల్మెట్‌తోనే ప్రాణరక్షణద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం విలాసం కాదని, అది ప్రాణరక్షణ కవచమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని, వారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చూడాలని సూచించారు. "రక్షణతో కూడిన ప్రయాణం – మీ కుటుంబానికి ఆనందం" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస? నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



స్థానిక 46 డివిజన్ పరిధిలోని జూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రాలలో ఈరోజు వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లి మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో ఖమ్మం నియోజకవర్గం లో అభివృద్ధి, ప్రజా సంక్షేమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి. కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేసినట్లు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈరోజు విశేషంగా వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టి పిల్లలకు పలకలు పుస్తకాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, హెల్పర్ జయలక్ష్మి స్థానిక మహిళలు సంగీత, మేకల సంధ్యా, జానమ్మ, శిరీష , మమత, కవిత, ఉమా, నవ్య, సరిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ సమ్మక్క సారక్క ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన తోట రామారావు





ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

48 డివిజన్ లోని వెంకటేశ్వర నగర్ ప్రాంతంలో నిర్మితమై ఉన్న సమ్మక్క సారక్క ఆలయంలో ఇటీవల మున్నేరు వరద ప్రవాహంతో కొట్టుకపోయినా ప్రహరీ గోడ నిర్మాణానికి జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు తోట రామారావు 25,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 28, 29న జరగనున్న సమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు అందించి అమ్మవారి దర్శన భాగ్యాన్ని కలిగించే దిశగా ఆలయ కమిటీ వారు ఆలయంలో ఉన్న మరమ్మత్తులను పూర్తి చేసే దిశగా మున్నేరు ప్రవాహానికి కొట్టుకుపోయిన ప్రహరీ గోడ నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని తోట రామారావు ని అడిగిన వెను వెంటనే వారు స్పందించి ఈ ఆర్థిక సహాయం చేయటం జరిగిందని సమ్మక్క సారక్క ఆలయ కమిటీ సభ్యులు కీర్తిశేషులు చిన్నం ఉప్పలమ్మ కుమారుడు చిన్నం బాలరాజు, అనిత, చిన్నం శ్రీను, మంజుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్, తోట రమేష్, చేతి కృష్ణ,కిషన్ నాయక్, బాబా, రవీందర్, మహేష్, మధు లింగారెడ్డి, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే నా లక్ష్యం..

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...**

**-మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే...**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

విద్యార్థులకు మెరుగైన విద్యా అందించడంతోపాటు, మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే నా లక్ష్యమనిఅశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.శుక్రవారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.మండల కేంద్రంలో రు 31, లక్షల వ్యయంతో నిర్మించిన మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయాన్ని సర్పంచ్ లాకావత్ లక్ష్మి తో కలిసి ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 లక్షలతో నిర్మించే సైన్స్ ల్యాబ్ కు శంకుస్థాపన, కెసిఆర్ కాలనీలోని 11 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, ప్రారంభం, తెలంగాణ గిరిజన బాలికల గురుకులంలో 30 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేశారు అనంతరం రైతులకు ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా 8.20 లక్షలతో వచ్చిన వ్యవసాయ యంత్రాల పనిముట్లను లబ్ధిదారులకు అందజేశారు. 4 లక్షల 30 వేల రూపాయల కళ్యాణి లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, రైతులు వ్యవసాయ పనిముట్లతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు, 1కోటి రూపాయల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని , నియోజకవర్గ వ్యాప్తంగా విద్యారంగానికి 8 కోట్ల 75 లక్షలతో నూతన నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటమే తన ముఖ్యదేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, సభ్యులు





దుబ్బాకుల రాము, ఉప సర్పంచ్ మారగాని అశోక్, శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు, ఏడిఏ రవికుమార్, తహశీల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, ఏవో అనుష, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు వేముల నరేష్ జిల్లా నాయకులు వేముల రమణ, నాయకులు కట్ట శివ, చల్ల పుల్లయ్య బాణావత్ బీముడు, యదాల వెంకన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

**– మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి...**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో వివరాలు నమోదు చేసుకోవాలని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి తెలిపారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు 11 అంకెల ఫార్మర్ ఐడి జనరేట్ అవుతుందని,భవిష్యత్తులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ ఐడిని ప్రామాణికంగా తీసుకుంటారని అన్నారు.ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి కాని రైతులకు వచ్చే విడత పిఎం కిసాన్ నిధులు నిలిపివేయబడతాయని ,కావున ఇంకా నమోదు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని వెల్లడించారు.గ్రామాలలో అందుబాటులో



ఉండే రైతులు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా,మండలంలో వ్యవసాయ భూమి ఉండి ఇతర ప్రాంతాలలో నివాసం ఉంటున్న రైతులు వారికి దగ్గరలో గల మీసేవ ద్వారా కూడా రిజిస్ట్రీ చేయించుకోవచ్చని తెలియజేశారు.ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కొరకు భూమి పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ లింక్ అయిన మొబైల్ ను తీసుకొని వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ బాబా,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన కళాశాల భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన:

**– ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భూమి పూజ చేశారు జూనియర్ కళాశాల లో 18 నూతన తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ భూమి పూజ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు గతంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో ఇదే కళాశాలలో చదువుకున్న స్థానికుడైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఒప్పించి అదనపు తరగతి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడిందని విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు . ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా పాలనలో విద్యాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని గతంలో లేనివిధంగా హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మేస్చార్జీలు కాస్మటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. అధికారులను ఆదేశించారు అదేవిధంగా కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని గతంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో మాత్రమే పేరెంట్స్ కమిటీలు ఉండేవని సమావేశాలు జరిగేయమని అందుకు భిన్నంగా ఈ ప్రభుత్వంలో జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఒక చక్కటి మార్గం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారు గతంలో అనేక ఇబ్బందులు పడ్డారని తాను కూడా కటిక నేలపై పడుకుని చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అందుకు భిన్నంగా ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుందని కార్పొరేట్ కళాశాలల స్థాయికి ధీటుగా వైరాలో 200 కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభం కాబోతుందని అది వైరాగే తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని జీవితంలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సన్మానించారు. ఇదే కళాశాలలో చదువుకుని డాక్టర్ గా. సివిల్ ఇంజనీర్లుగా. సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. విద్యా కమిటీ చైర్మన్ బుడిగి సునీత. పాలేటి నరసింహారావు . ధర్నా రాజశేఖర్ .పమ్మి అశోక్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా విద్యాశాఖ అధికారి. డి ఈ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భక్త రామదాసు జయంతి వేడుకలు...

**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్).**



భద్రాచలం రామయ్య ఆలయ నిర్మాణకుడు, వాగ్గేయకారుడు భక్త రామదాసు 393 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో ఉన్న రామదాసు విగ్రహానికి సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయంలో ప్రతి సంవత్సరం రామదాసు జయంతి నిర్వహిస్తున్నామని, రామదాసు కీర్తనలను గానం చేయని భజన బృందం, రామ మందిరం లేని గ్రామం గాని తెలుగు నాట కనబడదని, ఆయన రామ భక్తి, కీర్తనలతో తెలుగువారిని ముచ్చెత్తారని, ఆయన అసలు పేరు కంచర్ల గోపన్న అని, గోల్కొండ తానిషా ప్రభుత్వంలో భద్రాచలం ప్రాంతానికి తహశీల్దార్ గా పని చేశాడని, ఆయన సారధ్యంలోనే భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం జరిగిందన్నారు. ఆయన కీర్తనలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనకు,ఖమ్మం నియోజకవర్గం లో మంత్రి తుమ్మల చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో 33వ డివిజన్ కార్పొరేటర్ తోట వీరభద్రం ఆధ్వర్యంలో నుండి 60 కుటుంబాలు బి.ఆర్.యస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది,ఈ సందర్భంగా మంత్రి గారు పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు, మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమన్వయం పనిచేయాలని కోరారు,రానున్న రోజుల్లో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతానని పిలుపునిచ్చారు,రాబోయే కార్పొరేషన్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి,ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్,దొంగరి చంద్రమౌళి,దాస్ మౌళి పులిపాటి సంపత్ కుమార్, నల్లబెల్లి గౌతం, అల్లం శ్రీను,శెట్టి రమేష్,వడ్డబోయిన కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణే...మనకు భద్రత

**అతివేగం వల్లనే..ప్రమాదాలు**
**మానవ తప్పిదాలే..పెను ప్రమాదాలకు కారణాలు**
**నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలను బలి తీసుకోవద్దు**
**రోడ్డు భద్రతా మాసోత్సవాలలో ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేసి తిరిగి ఇంటికి చేరుకునే విధంగా ప్రతీ ఒక్కరూ వాహనాలను నడపాలని..అతివేగం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని..మన జీవితం చాలా చిన్నది.ఎంతో జాగ్రత్తగా ఉండాలని..స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కిన్నెర కల్యాణ మండపంలో మణుగూరు పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఎ రైవ్..ఎ లైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డుప్రమాదాల వల్ల మన వెనుక తల్లిదండ్రులు, భార్య,పిల్లలను అనాధలు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.

జీవితంలో అన్నీ చూసి వృద్ధాప్యంలో ..అనారోగ్యంతో చనిపోతే కొంత పర్వాలేదు కానీ...మద్యం సేవించి..రాష్ డ్రైవింగ్ తో...మన తప్పిదాల వల్ల ప్రమాదంలో చనిపోతే వెనుక మనపై ఆధారపడి ఉన్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.అందుకని ప్రతీ ఒక్కరూ రోడ్డు పై వాహనాలు నడిపే వారు హెల్మెట్లు..కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ కూడా తప్పనిసరిగా ధరించాలని కోరారు. స్వీయ రక్షణ వల్ల ప్రమాదాలను నివరించవచ్చని అన్నారు.ఇటీవల బస్సు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని..బస్సు డ్రైవర్లు కూడా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే..ఎంతో మంది ప్రాణాలు





కోల్పోతారన్నారు.

నిర్లక్ష్యంతో నిండు ప్రాణాన్ని బలి తీసుకోవద్దని.. డ్రగ్స్ పట్ల కూడా యువత దూరంగా ఉండాలని కోరారు.ప్రమాదాల నివారణకు మీరే జాగ్రత్తలు తీసుకోవాలని.. డ్రైవింగ్ చేసే సమయంలో మన తల్లిదండ్రులు, భార్యా పిల్లలను మననం చేసుకుని వాహనాలు నడపాలని కోరారు.

**–రోడ్డు ప్రమాదాల వలనే ఎక్కువ మరణాలు.**
**–డిఎస్పీ వి.రవీందర్ రెడ్డి**

పది రోజులుగా గ్రామాల్లో కూడా విస్తృతంగా ప్రచారం చేసామని గతంలో ఎక్కడైతే ప్రమాదాలు జరిగాయో ఆయా ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలతో బాధపడే కుటుంబాల ద్వారా అవేర్ నెస్ తెచ్చామని అన్నారు.

ఎక్కువ మరణాలు రోడ్డు ప్రమాదాల వలనే జరుగుతున్నాయని డిఎస్పీ తెలిపారు.రోజుకు ప్రమాదాల్లో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7 వేల మందికి పైగా చనిపోతున్నారని..వేగం..సెల్ ఫోన్.. హెల్మెట్ లేకపోవడం.. ఓవర్ టేక్ ఇలా అనేక కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు.

80 శాతం ప్రమాదాలు తలకు బలమైన గాయాల వల్లనే మృతి చెందుతున్నారని..

డిఫెన్స్ డ్రైవింగ్ చాలా ముఖ్యమని.. డిఫెన్స్ డ్రైవింగ్ అంటే ఎదుటనుండి వచ్చే వాహనాన్ని...ప్రక్క సందులో నుండి వచ్చే వాహనాన్ని గమనించి డ్రైవింగ్ చేయాలన్నారు.మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. వాహనదారులు సురక్షిత ప్రయాణం చేసి తమ గమ్యాలకు క్షేమంగా వెళ్లాలని కోరారు. సమావేశంలో సి ఐ పాటి నాగబాబు,ఎస్సైలు సి హెచ్ నగేష్,శ్రావణ్ కుమార్ ,ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

**–ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి**
**–ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చూడాలి**
**–సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) – ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలో నందు ఎం ఈ ఓ కార్యాలయం, హై స్కూల్ హెడ్మాస్టర్లు, అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులతో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య, తాగునీరు, విద్యుత్, గ్రామీణ మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను అధికారులు పరస్పర సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే ఈ సమావేశంలో ప్రతి శాఖ అధికారులను వారి వారి శాఖల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకా ఏయే వసతులు అవసరమో వివరంగా అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది, పరికరాలు, నిధుల అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీశాఖ అధికారులు సమయపాలనతో, బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే హితవు పలికారు.సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల ప్రస్తుత పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను ఎమ్మెల్యేకి వివరించారు.

## పురపాలక కార్యాలయంలో మై ఇండియా మై ఓట్ కార్యక్రమం



కార్యాలయ ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేయించిన మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు

అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)– ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి నాగరాజు ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో మై ఇండియా మై ఓటు కార్యక్రమం మరియు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు మాట్లాడుతూ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు వేయటం పై పూర్తి అవగాహన ఓటరు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆధార్ ఉత్తమ సేవలకు కలెక్టర్ తో ప్రశంసా పత్రం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్).భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఆధార్ క్యాంపులో ఉత్తమ సేవలు అందించిన గుండాల మీసేవ నిర్వాహకులు ఇర్ప కిషోర్ కు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం తన చాంబర్‌లో ప్రశంసాపత్రాలు అందజేశారు.ఉత్తమ సేవలందించినందుకు వారిని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## మహాసభ విజయవంతం కై గోడ ప్రతులు ఆవిష్కరణ

గుండాల, సూర్య (మేజర్ న్యూస్).

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభ జనవరి 25వ తారీఖున ఖమ్మంలో నిర్వహిస్తున్న తరుణంలో మహాసభ విజయవంతం కై గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో గోడప్రతులను ఆవిష్కరించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుండి గ్రామీణహవైద్యులు అత్యధికంగా ఈ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా, మండల కమిటీ నాయకులు తిరుక్కోళ్లూరు రాము, మహమ్మద్ మహమూద్, గొల్లపల్లి రమేష్, సోలం సతీష్, కోడూరు భాస్కరాచారి,హమ్మిండలోజు సత్యం, కొనతం రాములు, రాంబాబు, సతీష్, బాలు, రాంబాబు, రషీద్, నవీన్, నారాయణ, నరసింహారావు, విజయ్, సమ్మరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 24, జనవరి 2026

# విద్యా ప్రమాణాలు పెరగాలంటే తల్లిదండ్రుల సహకారం అవసరం






గుండాల, సూర్య (మేజర్ న్యూస్) విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరగాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మునిగంటి కృష్ణయ్య అన్నారు. తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్య హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తుందని ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దీనికి గాను తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇంకా అనేక రకాలైన శిక్షణలను ఇవ్వడానికి సరైన వసతులను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలుపెంచడానికి తమ కళాశాల అధ్యాపకుల సహకారంతో కృషి చేస్తున్నామని దీనికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం తమ కళాశాలలో విద్యనభ్యసించి వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఉప సర్పంచ్ తాటి పాపారావు,హోవార్డు మెంబర్ ఈసం చంద్రయ్య, ఏఏసిఎస్ చైర్మన్ బొబ్బిలి శ్రీదేవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం... కాలుష్యాన్ని నివారిద్దాం..



నర్సరీని ప్రారంభించిన.. దుర్గ రాశి వెంకన్న

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మొక్కలు నాటి వాటిని సంరక్షిద్దాం... వాతావరణ కాలుష్యాన్ని నివారించి.. మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని సిపిఐ పార్టీ జిల్లా పోలిట్ బ్యూరో సభ్యుడు దుర్గరాసి వెంకన్న అన్నారు. శుక్రవారం బాబు క్యాంప్ సర్పంచ్ నునావత్ కుమారి, ఉప సర్పంచ్ పొలమురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని నర్సరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నర్సరీలో పెంచే మొక్కలను బాబు క్యాంపు లోని రోడ్ల ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడం తద్వారా అవి పెరిగి వాతావరణ కాలుష్యాన్ని నివారించి, చక్కటి ఆక్సిజన్ మనకు అందిస్తుందని తెలిపారు. అలాగే నర్సరీలో మొక్కలను ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, గ్రామ ప్రజలు వాటిని ఇంటి ఆవరణలో నాటి సంరక్షించే బాధ్యత తీసుకుంటే, ఆ మొక్కలు పెరిగిన అనంతరము, అవి సహజవాయువును మనకు అందిస్తుందని, ఆ చెట్లనుండి వెలువడే ఆక్సిజన్ ను పీల్చుకొని మనం సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు, దీనికి ఉదాహరణని కేరళ రాష్ట్రమని, ఆ రాష్ట్రంలో ఎక్కడ చూసిన పచ్చని చెట్లతో నిండి ఉంటుందని, ఆ చెట్ల ద్వారా వచ్చే సహజవాయువును తీసుకొని అక్కడి ప్రజలు ఆరోగ్యవంతంగా జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కటి కథనాలను ప్రచురించడంలో సూర్య దినపత్రిక నెంబర్ వన్

## 2026 సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన... వాసిరెడ్డి మురళి



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) చక్కటి కథనాలు ప్రచురించి పాఠకులకు చేరవేయటంలో సూర్య దినపత్రిక మొదటి వరుసలో ఉంటుందని విద్య నగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి మురళి అన్నారు, శుక్రవారం విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో2026 సూర్య దినపత్రిక క్యాలెండర్ ను మండల రిపోర్ట్ జాన్సన్ డేవిడ్ (బాబు) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సూర్య దినపత్రికలో ప్రచురించిన కథనాలు పాఠకులను ఆకర్షిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను వెలికి తీసి సూర్య దినపత్రికలు ప్రచురించడంలో ముందు ఉంటుందని తెలిపారు, అంతేకాకుండా ఆ సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని పోయి దాన్ని పరిష్కరించే వరకు శ్రమిస్తుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా సూర్య దినపత్రిక పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, రామకృష్ణ, అమర్, మేఘన, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాటన్న నగర్ ఊరవాగుకు మరమ్మత్తులు



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని రాయి గూడెం గ్రామం నుండి బాటన్న నగర్ వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో స్థానిక నూతన సర్పంచ్ వాసం సుస్మిత ఆదేశాల మేరకు ఊర వాగు కు తూములు వేసి గ్రావెల్ పోసి గుంతల మాయంగా ఉన్న రహదారికి గ్రావెల్ మట్టి రోడ్లు పోసి మరమ్మతులు చేపట్టారు.ఈ పనులను ఉప సర్పంచ్ ఆరిఫ్, వార్డు సభ్యులు నరసమ్మ, సత్యం, కృష్ణ, స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు.రహదారికి గ్రామ ప్రజలు శ్రమదానం చేస్తు సహకరించారు.

# ఘనంగా జాన్ పాడు సైదులు జయంతి వేడుకలు

## మాచిన పేట దర్గా వద్ద మొక్కులు చెల్లించిన బంజారా సోదరులు





జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని మాచినపేట తండా గ్రామంలో శుక్రవారం బంజారా సోదరులు జాన్ పహాడ్ సైదులు స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తండాలోని పలు కుటుంబాలు వారసత్వంగా జేత్యా తండాలోని జాన్ పహాడ్ సైదులు స్వామి జయంతి వేడుకలను జరుపుకోవడం ఆచారంగా ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం జయంతి ని కుటుంబ సభ్యులతో కలసి డప్పు వాయిద్యాలతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవడం తమ సంప్రదాయంగా ఉందని అన్నారు.జాన్ పహాడ్ సైదులు స్వామి ఆశీస్సులతొ తాము పాడి పంటలు,ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శంకర్ నాయక్,సేవియా నాయక్,బద్దు నాయక్,నాగేశ్వరావు నాయక్, సైదులు నాయక్,జాను నాయక్, ప్రేమ్ నాయక్,నరసింహ నాయక్ రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్ను శారమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన వేల్పుల నరసింహారావు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)జూలూరుపాడు గ్రామంలో వెన్ను శారమ్మ ఇటీవల మరణించారు.ఆమె దశదిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు శుక్రవారం నిర్వహించారు.శారమ్మ దశదిన కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వేల్పుల నరసింహారావు పాల్గొని శారమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నల్లమోతు రంగారావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఏదిలాపురం గోపాలరావు,గ్రామ పెద్దలు చెరుకుమల్లి నాగేశ్వరరావు,ఆరబోయిన హుస్సేన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



సూర్య
www.suryaa.com
శనివారం 24, జనవరి 2026

# సింగరేణి హైస్కూల్లో రూ.13 లక్షలతో డైనింగ్ హాల్



**ప్రారంభించిన ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు ఆర్ సి ; మణుగూరు ఏరియా పరిధిలోని పి.వి. కాలనీ సింగరేణి హైస్కూల్లో సుమారు రూ.13 లక్షల వ్యయంతో ఆధునీకరించిన డైనింగ్ హాల్ (భోజనశాల) ను శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు ఎండలో, వానలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యవంతంగా భోజనం చేయాలనే సదుద్దేశంతో ఈ డైనింగ్ హాల్ను ఆధునికరించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మీ అందరి ఉజ్వల భవిష్యత్తుకై కార్పొరేట్ విద్యా సంస్థలకు తీసిపోని రీతిలో ఉత్తమ ప్రమాణాలతో, సకల సౌకర్యాలతో ఉత్తమ విద్యను అందిస్తూ నూరు శాతం ఫలితాలు సాధిస్తున్న సింగరేణి పాఠశాలకు మరింత మంచి పేరు తేవాలని విద్యార్థిని, విద్యార్థులందరికి సూచించారు. అలాగే ఈ సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, డిజిఎం (సివిల్) శివ ప్రసాద్, గుర్తింపు సంఘాల బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, క్వాలిటీ విభాగం హెచ్ఓడి నాగరమేష్, ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి స్వప్న, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.వి. ఎస్. ఎన్. ప్రవీణ్ మరియు సింగరేణి పాఠశాల హెచ్ ఎం ఆర్. కల్యాణి పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఇతర సింగరేణి అధికారులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



కొత్తగూడెం కలక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్):శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు.

రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు.ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు, మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



కొత్తగూడెం కలక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, జననఉమరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు.ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు.మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వఉప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# టూవిలర్ ను ఢీ కొట్టిన ట్రాలీ ఆటో

**ప్రమాదంలో అమృత్ సింగ్ అనె వ్యక్తి కాలికి తీవ్ర గాయం**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండల కేంద్రం పత్తి మార్కెట్ సమీపం వద్ద శుక్రవారం టూవీలర్ వాహనాన్ని ట్రాలీ ఆటో ఢీ కొట్టడంతో ప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో మిర్యాలగూడెం కు చెందిన అమృత్ సింగ్ అనే వ్యక్తి కాలికి తీవ్ర గాయమైంది.కొత్తగూడెం బంధువుల ఇంట్లో ఓ వేడుకలో పాల్గొని తమ ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడెం వెళ్లే క్రమంలో తల్లాడ వైపు నుంచి వస్తున్న ట్రాలీ ఆటో ఢీకొని ప్రమాదం సంభవించినట్లు ప్రమాదంలో గాయపడిన అమృత్ సింగ్,గురుజిత్ సింగ్ తెలిపారు.ప్రమాదం జరిగిన ప్రదేశానికి జూలూరుపాడు పోలీసులు చేరుకొని క్షతగాత్రులను 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన ట్రాలీ ఆటోను జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఆదుకోవాలని ఎమ్మెల్యే కి ఆటోడ్రైవర్ల వినతి



మణుగూరు ఆర్ సి ; తమను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 2023 ఎన్నికలలో భాగంగా మహాలక్ష్మీ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని. దీని వలన టాటా మ్యాజిక్, ఆటో రిక్షా వంటి సంస్థలను నిర్వీర్యం అయినవని. రోడ్డు రవాణాకు సంబంధించిన వ్యవస్థలు కుంటుపడి పోయాయని...కాని ఈ పథకాలకు మేము వ్యతిరేకం కాదని, డ్రైవర్లు మరియు ఓవర్లు ఇప్పటివరకు సహనంతో ప్రభుత్వం సహాయం చేస్తుందని 26 నెలలుగా ఎదరుచూ చూస్తున్నామని.. 26 నెలలు గడిచినా మాకు రూ.12,000/- ఇవ్వకపోగా అన్ని రూట్లకు బస్సులు పెంచారని వినతిపత్రంలో పేర్కొన్నారు.మా డ్రైవర్లు రోడ్డున పడ్డారని..మన ప్రభుత్వం మీద నమ్మకంతో ఇన్ని రోజులు ఆగినామని, ఆటో మరియు ఆ క్యాబ్ డ్రైవర్లకు 5 లక్షల ప్రమాద భీమా ప్రభుత్వం నుండి అమలు చేయవలసినదిగా కోరారు.

# తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

**– ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – సిద్దిపేటలో న్యాయవాది అశోక్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు,తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణచట్టం లేకపోవడం మూలంగా న్యాయవాదులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇంకా ఎంతమంది న్యాయవాదులపై దాడులు జరిగిన తర్వాత న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేస్తారని ప్రశ్నించారు??.రాష్ట్ర వ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న కీలక సమయంలో న్యాయవాదిపై కోర్టులో దాడి జరగడం హేయమన్నారు.న్యాయవాదిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. న్యాయవాదుల రక్షణ విషయంలో తెలంగాణ బార్ ఫెడరేషన్ వారు రేపటి నుండి చేపట్టనున్న నిరహార దీక్షలకు మద్దతు ఇస్తున్నామని,ఈదీక్షలు న్యాయవాదుల రక్షణ చట్టం అమలు అయ్యేవరకుకొనసాగించాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అంబటి రమేష్,ఎర్రపాటి కృష్ణ, ఎన్.నరసింహా చారి, వడ్లకొండ హరిప్రసాద్, గంగిరెడ్డి కరుణాకర్ రెడ్డిలి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కిషన్ రెడ్డి కాంట్రాక్టు కార్మికుల జీతాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలి

- కాంట్రాక్టర్లతో మీటింగ్ ఎందుకు..?
- కార్మికులతో పెట్టండి మీటింగ్...!
- వేతనాలు పెంపు పై స్పష్టమైన హామీ ఇవ్వాలని సిఐటియు డిమాండ్.





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)= కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, భూక్య రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన విస్తృత సమావేశాలలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 24 , 25 తేదీల్లో భద్రాద్రి జిల్లాలో ఉన్న బొగ్గు గనుల వద్ద పర్యటన కు వస్తున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఈ పర్యటన ఎందుకు చేస్తున్నారో ముందుగా కార్మిక వర్గానికి తెలపాలని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి చెందాలంటే లాభాలు రావాలంటే కాంట్రాక్టు కార్మికుల శ్రమ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని , నిరంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడకుండా వేతనాలు పెంచకుండా ఈ పర్యటన ఎందుకు చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి వేతనాలు సమస్యల పట్ల స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం, అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల జీతాల కోసం చర్చించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. జీతాలు కోసం మాట్లాడాలని డిమాండ్ చేశారు. లేదంటే కిషన్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీవితాలు ఆగమవుతున్న సమయంలో కేంద్రంలో ఉన్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు వలంబించడం వల్ల, ఫలితంగానే కార్మిక వర్గం అనేక ఇబ్బందులు పాలవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం వస్తున్న సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సమస్యలతో స్వాగతం పలికే విధంగా కిషన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు . 24 25 తేదీల్లో పర్యటన సందర్భంగా కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొత్తగూడెం పట్టణ నాయకులు నందిపాటి రమేష్, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం, భాస్కర్, సత్యనారాయణ, రాణి, వెంకటేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు



ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని సెంటర్లో తెలుగుదేశం పార్టీ దిమ్మ వద్ద తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 43వ జన్మదిన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోమల దుర్గాప్రసాద్, బజ్జూర్ వెంకటేశ్వరావు, తోట పవన్, కనకం వెంకటేశ్వర్లు, కేసరి శీను, లగడపాటి భాస్కర్ మధు, సుమన్, బట్టు శంకర్, కంటే రామకృష్ణ, కందుకూరి వెంకటేశ్వర్లు, కంటే శేషు, కనకం ముత్తయ్య, పలగాని వినయ్, జంపాల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకలకు ఏర్పాట్లు

- ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు.

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లొ ఈనెల 26వ తేదీన నిర్వహించే 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకుశుక్రవారమున కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలలు కళాశాలల నుండి వచ్చిన విధ్యార్థిని విధ్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివకేశవ రావు, డివై.పిఎంలు కే.శివ కుమార్, కే.సునిల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సేవా కొ-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ , స్కౌంట్స్ & గైడ్స్ మరియు వివిధ పాఠశాలల మరియు కళాశాలల నుండి వచ్చిన విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి ని భ్రష్టు పట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

-నాటి నేటి పాలకులవల్లే సింగరేణి భవిష్యత్తు అందకారంగా మారింది - గత టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి లో చేయి పెడితే...
- కాంగ్రెస్ ప్రభుత్వం కాలు పెట్టి సింగరేణి సొమ్ము ను దోచుకున్నారు
- సింగరేణి లో యూనియన్ లను డమ్మి చేర్చిన యాజమాన్యం
-రాజకీయ జోక్యం తో సంస్థను దివాలా తీసే విధంగా తయారు చేశారు
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్



కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భ్రష్టు పట్టిస్తున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ఆరోపించారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్ మైన్స్ లో జరిగిన గేట్ మీటింగ్ అనంతరం శేషగిరి భవన్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమస్త పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు తప్పువని స్పష్టం చేశారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను సింగరేణి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాటి, నేటి పాలకుల వల్లే సింగరేణి భవిష్యత్తు అంతకారంగా మారిందని విమర్శించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిలో చేయి పెడితే... కాంగ్రెస్ ప్రభుత్వం కాల్ పెట్టి సింగరేణి సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణిలో కార్మిక సంఘాలను డమ్మీ చేసి రాజకీయ జోక్యంతో సమస్త దివాలా తీసే విధంగా తయారు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ 48 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడం వల్ల కొత్తగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.ఎం.డి.ఆర్ చట్టం కింద కొత్త గనులు రావడం కోసం సింగరేణి టెండర్ వేసి దక్కించుకున్న గనులు తవ్వాలన్న సంస్థ లో డబ్బులు ఎక్కడున్నాయని ఆయన ప్రశ్నించారు. సింగరేణి సంస్థ ను తమ జేబు సంస్థగా వాడుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భ్రష్టు పట్టిస్తున్నాయని వ్యాఖ్యానించారు. సింగరేణి ని గాడిన పెట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ 2014 కు ముందు బాగానే ఉందని, సింగరేణి కార్మికులు సకలజనుల సమ్మెతో కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యం చేసుకోవడంతోపాటు యూనియన్ లను డమ్మి చేసిందని ఆరోపించారు. అంతేగాక సర్పంచ్ దగ్గర నుంచి మంత్రుల వరకు పైరవీలు చేసుకొనేందుకు స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా సంస్థ కు రావాల్సిన రూ 26 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. బీఆర్ యస్ ప్రభుత్వమే ఆనాడు తడిచర్ల కోల్ బ్లాకును సింగరేణికి ఇవ్వకుండా చేసిందని వ్యాఖ్యానించారు. బొగ్గు బ్లాకుల వేలానికి మద్దతునిచ్చిందన్నారు. కాంగ్రేసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సింగరేణి బకాయిలు ఇంకా పెరిగి నేడు అవి రు.48 వేల కోట్ల కు చేరాయని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో కొత్త గనులు రావాలన్న, వచ్చిన వాటిని తవ్వాలన్న డబ్బు అవసరమని పేర్కొన్నారు. బకాయిలు సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా కొత్త గనులు ఎట్లా తవ్వతారని ఆయన ప్రశ్నించారు. సింగరేణి లో గత ప్రభుత్వం చేయి పెడితే ఈ ప్రభుత్వం కాలు పెట్టి సింగరేణి సొమ్ము ను దుబారా చేస్తూ సంస్థ కు, కార్మికుల కు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. సంస్థ సి అండ్ ఎండి రాష్ట్ర ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండడం వల్ల నేడు సింగరేణి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో బొగ్గు టెండర్ ప్రక్రియ లో మంత్రుల మధ్య పోటీ వల్ల రాష్ట్రంలో రచ్చ జరిగిందని, వాటిని రద్దు చేసి పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహించి నైని బొగ్గు బ్లాక్ ను నడిపించాలని, సింగరేణి లో ఇంతా జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ కు చెందిన బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి పట్టించుకోకుండా సంస్థ ను భ్రష్టు పట్టిస్తున్నారని, సింగరేణికి బొగ్గు బ్లాకులు కేటాయించకుండా చోద్యం చాస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని, వీటి అమలు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు లేబర్ కోడ్ లు అమలు అవుతాయని, దీని వల్ల బొగ్గు పరిశ్రమ లో గతంలో జీతాలు పెంచాలంటే వేజ్ బోర్డు ఒప్పందాలు జరిగాయని ఇక నుంచి లేబర్ కమిషన్ వేసి జీతాలు ఎంత పెంచాలో నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గం కు నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె కు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, సింగరేణి లో కూడా సమ్మె చేయాలని ఆయన కార్మికులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, వీరస్వామి, రమణమూర్తి, గట్టయ్య, కృష్టోఫర్, సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్,ఏం ఆర్ కే ప్రసాద్, హీరాలాల్,కోటి,మెంగన్ రవి,మండల రాజు,బండారి మల్లయ్య, నితిన్, నరేష్, రమేష్, రాజేశ్వరరావు, మతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, కొవ్వూరి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఇన్వాల్డ్ అయిన ఉద్యోగుల పిల్లలకు త్వరగా ఉద్యోగం ఇవ్వాలి

- త్వరితగతిన అధికారులు ఏర్పాటు చేయాలి
- ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ జీఎంకు మెమరాండం అందజేత

కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్)= సింగరేణి సంస్థలు మెడికల్ ఇన్వాల్వ్ అయిన ఉద్యోగుల పిల్లలకు స్వర్గ దిన ఉద్యోగులు చేరే విధంగా ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జిఎం ఆఫీస్ నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థలో మెడికల్ ఇన్వాల్డ్ అయిన 200 మంది పైచిలుకు ఉద్యోగుల పిల్లలు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అందులో కొత్తగూడెం ఏరియాలో సుమారు 30 మంది ఉద్యోగులు మెడికల్ ఇన్వాల్డ్ అయి ఉన్నారని తెలిపారు. వారందరికీ త్వరగా ఉద్యోగం వచ్చే విధంగా చూడాలని జీ.ఎం కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క సమస్యను సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని ఆ వినతిపత్రం తెలిపారు. వీరికి త్వరగా ఉద్యోగం లో చేరే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా సింగరేణి సంస్థలో పని చేసి రిటైర్డ్ అయిన కొంతమంది మాజీ ఉద్యోగులకు లాభాల వాట, అలాగే పిఎల్ఆర్ బోనస్ త్వరగా ఇచ్చే విధంగా చూడాలని సూచించారు. అయితే వారందరూ ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో పనిచేసే వారి రక్తాన్ని చెమటగా మార్చి ఎన్నో ఒడిదులుకులు ఎదుర్కొని సింగరేణి సంస్థ మనుగడకు కాపాడడం కోసం కృషి చేశారన్నారు. ఉత్పత్తి ఉత్పాదకతలో వారి తోడ్పాటు ఎంతో ఉందన్నారు. అందుకు జి.ఎం సానుకూలంగా స్పందించి సింగరేణి సంస్థలో ఇన్వాల్వ్ అయిన కార్మికుల పిల్లలకు పై అధికారులతో మాట్లాడి ఉద్యోగాలు త్వరగా వచ్చే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది.

# గంజాయి పట్టివేత

- ఐదుగురి అరెస్ట్, ఇద్దరు పరారి




పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- గురువారం సుమారు 06:30 గంటల సమయంలో బస్టాండ్ లో చేతిలో బ్యాగులు పట్టుకుని ఉన్న ఐదుగురు అనుమానితులను సోదా చేయగా వారి వద్ద సుమారు 42 కేజీల గంజాయి దొరికింది. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారందరూ చెన్నై నుండి భద్రాచలంకి వచ్చి ఇక్కడ శ్రీను అనే వ్యక్తి నుండి గంజాయి కొనుక్కుని వెళ్తూ మధ్యలో పాల్వంచలో దిగి, జంగారెడ్డిగూడెం వెళ్ళే బస్ కోసం వేచి చూస్తుండగా పాల్వంచ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరందరూ భద్రాచలంలో తక్కువ ధర కి గంజాయి కొనుక్కుని వెళ్లి, చెన్నై లోని నరేందర్ అనే వ్యక్తికీ ఎక్కువ ధరకి అమ్ముతుంటారు. వీరి వద్ద నుండి 42 కేజీల గంజాయి, 5 సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. ఝాన్సీ అయ్యప్పన్, ధనలక్ష్మి సురేష్, కుమారస్వామి, వనిత గణేష్, వలియమ్మ శన్ముగంమ్, శ్రీనివాసన్ మనికండన్ నిందితులు పట్టుపడగా నరేందర్, శ్రీను నిందితులు పరారిలో ఉన్నారు.

# ఉపాధి హామీ పథకం కోసం మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో నిరసన దీక్ష



పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్ )- ఉపాధి హామీ పథకం కోసం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం లో మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అన్యాయం చేసే కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును రద్దు చేయడం జరిగిందని ఆరోపించారు. (వీబీ జి రామ్ జి) గా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును తీసివేయాలి అని మోడీ సర్కార్ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పంచాయితీ తీర్మానమును బట్టి బిల్లును ఉప సంహరించుకోకపోతే అవసరమైతే పార్లమెంట్ ను ముట్టడించడానికి మేము సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కబర్దార్ బీజేపీ నాయకుల తీరును మార్చుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రజినీ, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, కార్యదర్శిలు సరిత, దివ్య, చెంచమ్మ, బ్లాక్ అధ్యక్షులు నాగమణి,కమలాబాయి, లక్ష్మి, పద్మ శ్రీ, మండల అధ్యక్షులు జయసుధ,స్వరూప, ప్రియాంక, కృష్ణవేణి, రమణారెడ్డి, భవాని, హైమావతి, మహిళా కాంగ్రెస్ మణులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో శానిటైజర్ పాట్స్ పంపిణీ



పాల్వంచ, సూర్య ( మేజర్ న్యూస్) ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలంబ ఆదేశానుసారం,టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు ఆదేశానుసార భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవి ప్రసన్న అధ్యక్షతన శుక్రవారం మహిళా కాంగ్రెస్ అధ్యర్యంలో పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో మహిళా కాంగ్రెస్ (నారి న్యాయ్) లో బాగంగా శానిటైజర్ పాట్స్ను ఆడపిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రజినీ , ప్రధాన కార్యదర్శి జ్యోతి,కార్యదర్శులు సరిత, దివ్య,చెంచమ్మ, బ్లాక్ అధ్యక్షులు నాగమణి, కమలాభాయ్, లక్ష్మి, పద్మ శ్రీ, మండల అధ్యక్షులు జయసుధ, స్వరూప, ప్రియాంక,కృష్ణవేణి, రమణారెడ్డి, జయమ్మభవాని,హైమావతి, మహిళా కాంగ్రెస్ మణులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి

- ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్
- ఐటిడిఏ ఉద్యోగ ఉపాధ్యాయులకు కిన్నెరసానిలో కీడా పోటీలు






పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- గిరిజన విద్యాభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి గణనీయమని ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ భద్రాచలం డిప్యూట్ డైరెక్టర్ అశోక్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యం ఇది నిర్వహణలో మానసిక శారీరక ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు
మానసిక ఉల్లాసం కొరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో రెండు రోజుల ఆటలు పోటీలను శుక్రవారం ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు తమ యొక్క విధి నిర్వహణలో సతమతమవుతూ నిత్యం గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ.... మానసిక శారీరక శారీరక ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు ముఖ్యమని గమనించి ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు దోహద పడతాయన్నారు. ఐటిడిఏ పిఓగా బాధ్యతలు చేపట్టిన నుండి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం.. ఉద్యోగులను ఉత్సాపరచడం లక్ష్యంగా ఈ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ఎన్.విజయలక్ష్మి, భద్రాద్రి, ఖమ్మం ఏసిఎంఓలు రాములు, కె.రమేష్, ఇల్లందు వైరా ఖమ్మం ఏటిడిఓలు, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, సహచర ఏ.ఎస్.ఓలు కె.వెంకట్ నారాయణ, ఎస్.నాగేశ్వరరావు, బి.రాంబాబు, స్థానిక పాఠశాల హెచ్ఎం యన్.చంద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసింహారావు, ఎల్.రవి, విజయలక్ష్మీ, బి.నామ, నాగమణి, శారద, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్, ఎం.వెంకటేశ్వర్లు, సున్నం రామారావు, బి.మోతిలాల్, పద్దం రాంబాబు, బి.హరికృష్ణ, కల్తి వెంకటేశ్వర్లు, శిరోమణి, నాగమణిలు, హెచ్.డబ్ల్యూ.ఓ కబీర్, రాంబాబు, నాగరాజు, కృష్ణవేణి, తార, తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలోని కొమరం భీమ్ కమిటీ హాల్ లో జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి గౌరవ సలహాదారులు వేముల కొండలరావు పాకాల పాటి రోశయ్య చౌదరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గద్దర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి దప్పు జానకి రాము జిల్లా కోశాధికారి షేక్ ఖాసిం ల చేతుల మీదుగా కార్డులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెహబూబ్ కనకం కొమరయ్య కేలోత్ కృష్ణ మూర్తుజా నిమ్మల రాంబాబు దాన లక్ష్మి భాష పద్మా మోహన్ విజయ్ రామారావు చిట్టిబాబు భాష విజయ్ రాములు మోలా ఎల్లయ్య రమేష్ మీరా మెహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయం

- డాక్టర్ సోమరాజు దొర
-ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి వేడుకలు
-నేతాజీ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన సంఘం సభ్యులు
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెల పంపిణీ



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయమని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సోమరాజు దొర అన్నారు. శుక్రవారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారుఈ సందర్భంగా డాక్టర్ సోమరాజు దొర మాట్లాడుతూ నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రోగులకు పాలు పండ్లు రొట్టెల పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. నేతాజీ యువజన సంఘం తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆయన కోరారు. యువత నేతాజీ యువజన సంఘం సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ నామ బుచ్చయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు బుడగం నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు భార్గవ్ సాయి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, పాకాలపాటి కళా పీఠం అధ్యక్షుడు రోశయ్య చౌదరి, న్యూ పాల్వంచ మెగా ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ ఖాసిం,నేతాజీ యువజన సంఘం సభ్యులు ఎండి అబ్దుల్ రజాక్, జె.స్టాలిన్, జారే బిక్షం, ఓం ప్రకాష్, ముగిది శ్రీరామ్, మీసాల సత్యం, ఎండి ఆసిఫ్, ఎరువ శ్రీనివాసరావు, శనగ రామచంద్రరావు, ఎండి యూసుఫ్, పి.ప్రసాద్, ఎం.సంతోష్, చిట్టి, రామచందర్ నాయక్, , మస్నా శ్రీనివాసరావు, సాదత్ అలీ,రామినాయుడు, గద్దర్ బాషా, భూక్య శంకర్, శ్రీపాద సత్యనారాయణ పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం

-విశిష్ట అతిథిగా హాజరై న జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మీమి
- సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** శ్రీ సరస్వతి శిశు మందిర్ కూలీలైన్ కొత్తగూడెంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసాలు ఘనంగా జరిగాయి పాఠశాల అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు శిశు తరగతుల అక్షరభ్యాస కార్యక్రమానికి హాజరైన శిశు తరగతుల పిల్లలకు ఉచిత పలకలు పుస్తకాలు అందజేశారు విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి ని పాఠశాల ఆచార్యులు పూర్ణకుంభంతో ఆహ్వానిస్తూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శిశువులకు అక్షరాలను దిద్దించి కార్యక్రమాన్ని ప్రారంభించారు పాఠశాల అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు రాజేశ్వరుల మనవరాలు 13 ఏళ్ల వయసులో రచించిన పారిషియన్ వానిసర్ అనే తెలుగు ఇంగ్లీషు నవలను వసంత పంచమి సందర్భంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకము విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆమె అభివర్ణించారు. పాఠశాల ఆచార్యులు ఇంగ్లీష్ పుస్తకాన్ని తెలుగులో అనువదించి అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు విద్యార్థులకు అక్షరాభ్యాసములో పాల్గొన్న శిశు తరగతుల పిల్లలకు ఉచితంగా పలకలు, పుస్తకాలు దుస్తులను బహుకరించారు. పాఠశాల కోశాధికారి రామానుజన్ ఆర్ఎస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులు ఇవ్వడం ముఖ్యం కాదని విద్యాసంపదను ఇవ్వగలిగితే వారి మనుగడకు నాంది అవుతుందని ఆయన తల్లిదండ్రులకు హితవుపలికారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో పాఠశాల పరిసరాల మాజీ కౌన్సిలర్ కాసుల ఉమారాణి వెంకట్ దంపతులు విద్యార్థులకు పలకలు పుస్తకాలు ప్రసాదాలు అందించారు. పాఠశాలకు ప్రతినెల రూ 1500 లు విరాళం అందజేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి, సభ్యులు మూడే మోహన్ రావు, బాలిశెట్టి సత్యభామ, పిల్లి రాజేశ్వరరావు, వీరన్న, కార్తీక్, వైశ్య ఇంటర్నేషనల్ ఫెడరేషన్ డైరెక్టర్లు, పాఠశాల తల్లిదండ్రులు శిశు తరగతుల తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## భక్త సమాజ మండలి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం, శ్రీనివాస గిరి మ్యాగజైన్ ఆవిష్కరణ



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- పట్టణంలోని శ్రీనివాస కాలనీలో గల శ్రీనివాసగిరి ఆలయ ప్రాంగణంలో ఆలయ ట్రస్ట్, భక్త సమాజ మండలి ఆధ్వర్యంలో పాల్వంచ, పరిసర ప్రాంత భక్తుల సమావేశం సేవా ట్రస్ట్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరావు, భక్త సమాజ మండలి అద్యక్షులు ఊకే భద్రయ్య అధ్యక్షతన, గౌరవ సలహాదారులు వంకదారు నరసింహకుమార్ నిర్వాహణలో ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధికి, మార్చి నెలలో జరుగబోవు శ్రీవారి బ్రహ్మోత్సవాల గురించి చర్చించారు. వివిద ప్రాంతాల నుంచి ఈ కార్యక్రమములో పాల్గొన్న భక్తులు, పట్టణ ప్రముకులు ఆలయ అభివృద్ధికి తమవంతుగా విరాళాలు ప్రకటించారు. అనంతరం భక్తుల సమక్షంలో శ్రీనివాసగిరి మ్యాగజైన్ ను ఆవిష్కరించారు. అనంతరం అర్చకులు అందరికి వేద ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమములో సేవా ట్రస్ట్ అద్యక్షులు డాక్టర్ బిక్కసాని సుదాకర్, సేవా ట్రస్ట్ కో-చైర్మన్ డాక్టర్ మండదపు ముక్కంటేశ్వరావు, కోశాదికారి సబెళ్ళ గోవిందరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచార్యులు, భక్తమండలి ప్రదాన కార్యదర్శి తాటికొండ శ్రీలత, సహాయక కార్యదర్శి ఏటుకూరి నరేశ్, కోశాదికారి పిట్ట లక్ష్మీరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నాగేశ్ శర్మ, అర్చకులు ఆరుట్ల ఫణిరాజ చార్యులు, సేవాదళ్ అద్యక్ష్య, కార్యదర్శులు కొంద్రు శివ, పరిశిక కిరణ్, మహిళా సంఘం అద్యక్ష్య, కార్యదర్శులు నిడమనేని అనూష, రేనాటి స్రవంతి, సబ్యులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రామ్



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) - స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలపై అవగాహన మరియు మోటివేషన్ ప్రోగ్రామ్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్గా ప్రముఖ విద్యావేత్త, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సాంద్రా పాల్గొన్నారు. విద్యార్థులకు జీవితంలో సాధించాల్సిన విజయాలు, లక్ష్య సాధనలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పరీక్షల భయాన్ని దూరం చేసి, చదువులో ఏకాగ్రత పెంపొందించుకునే విధానాలను స్పష్టంగా వివరించారు. విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండా విజయాన్ని సాధించగలరని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం 2024-25 పదవ తరగతిలో పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సత్కరించి, వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధినేతలు గొల్లపూడి జగదీశ్, మాచవరపు కోటేశ్వరరావు, డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల సి.ఏ.సి. నటరాజ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరం పై దాడి!

-ఇద్దరు అరెస్ట్, రెండు పుంజులు, మోటార్‌సైకిళ్లు స్వాధీనం

అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)-అశ్వరావుపేట మండలంలోని భీమునిగూడెం గ్రామ శివారులో కోడిపందాల స్థావరంపై ఈరోజు మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో అశ్వరావుపేట ఎస్ఐ యయాతి రాజు తన సిబ్బందితో ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, రెండు కోడిపుంజులు, రెండు మోటార్‌సైకిళ్లు, రూ 13,500 ల నగదు మరియు ఆరు మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరికొంతమంది పరార్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.